ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 70 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 08 మార్చి 2026






లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత

130 మంది మావోయిస్టులు లొంగుబాటు

గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్

## శాంతియుత వాతావరణమమే

# శ్రీరామరక్ష

**హైదరాబాద్,మార్చి 7 (పిసిడబ్ల్యూన్యూస్):** శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ మిగతా2లో...

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

### ఇది సిగ్గుచేటైన విసయంగా పరిగణిస్తున్నాం

### ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహం



**న్యూఢిల్లీ,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ బెంగాల్‌లో పాల్గొనాల్సిన అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్ వేదికను మార్చడం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కార్యక్రమానికి గైర్హాజరు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మిగతా2లో...

## కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

### - ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు




**అమరావతి,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయ భాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను మిగతా2లో...

# మహిళల రక్షణ... సమాజం బాధ్యత




- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మిగతా2లో...

## నేడు ఇంద్రకీలాద్రిలో మహాకుంభాభిషేకం

### - అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు అనిత, అచ్చన్న




## వ్యవసాయ యాంత్రీకరణకు

# సబ్సిడీ నిధులు

### - అధికారులను అదేశించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మిగతా2లో...

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ




# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

- మూడు పంటలకని చెప్పి ఒక్కి కూడా ఇవ్వరా
- కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు



**కరీంనగర్,మార్చి 7 (పిసిడబ్ల్యూన్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజక వర్గం గోపాలరావు పల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మిగతా2లో...

# 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

- హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల పక్రియ పూర్తిచేయాలి
- పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,మార్చి 7 (పిసిడబ్ల్యూన్యూస్):** ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్ ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని, ఇంకొంతమంది వాయిదాల మిగతా2లో...

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

(మొదటి పేజీ తరువాయి)

రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్ధతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్ధంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి మరియు జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ‑ూనున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. నీటి నిల్వలు సమృద్ధిగా ఉండటం, నేలలో తేమ నిల్వ ఉండటం, అలాగే దక్షిణ పశ్చిమ రుతుపవనాలు సాధారణంగా ప్రారంభమవుతాయనే అంచనాల నేపథ్యంలో రానున్న ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం సుమారు 60.60 లక్షల హెక్టార్లలో సాగు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్?2026 సీజన్‌కు రాష్ట్రానికి 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు.

# హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచస్థాయి ఏఐ ఆర్థిక ఆవిష్కరణలు

**• మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**హైదరాబాద్,మార్చి 7 (పిసిడబ్ల్యూన్యూస్):** కృత్రిమ మేధ ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం నాడు బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఫిక్కి నిర్వహించిన సిఎఫ్ ఓ ల సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కృత్రిమ మేధ టెక్నాలజీ పాత్రను పూర్తిగా మార్చేస్తోంది. ఇప్పటివరకు కంపెనీ ఖర్చులను లెక్కించడానికి ఉపయోగపడిన టెక్నాలజీ, ప్రస్తుతం ఆవిష్కరణలు, మెరుగైన ఆర్థిక నిర్ణయాలకు సహాయపడుతోంది. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత బలమైన ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందింది. వ్యాన్



గార్డ్, యుబిఎస్ , వెల్స్ ఫార్గో, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మాస్ మ్యూచువల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జెపి మోర్గాన్ చేస్ , గోల్డ్ మ్యాన్ శాక్స్, సిటి గ్రూప్ లాంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నగరంలో భారీ టెక్నాలజీ, అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మూడు లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయి. తెలంగాణ ఐటీ రంగం ఎగుమతులు సంవత్సరానికి దాదాపుగా 40 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. తదుపరి దశ విస్తరణ కోసం ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐకేఏఎం లను ఏర్పాటు చేస్తున్నాం. వీటి ద్వారా ఏఐ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడం, డిజిటల్ మౌలిక వసతులను మెరుగుపర్చడం, ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నిపుణులను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని మంత్రి అన్నారు. డిజిటల్ యుగంలో సీఎఫ్ఓల పాత్ర మరింత కీలకంగా మారింది కృత్రిమ మేధ, డేటా ఆధారిత రంగాల్లో పెట్టుబడులకు మార్గనిర్దేశర చేయడంలో వారి సేవలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. సదస్సులో మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ప్రముఖ నిర్మాత, విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్ బాబు, ఫిక్కి సిఎఫ్ ఓ కౌన్సిల్ ఛైర్మన్ రజనీష్ జైన్, కో ఛైర్మన్ సుబ్బయ్య కుమార్, విజ్ఞాన జ్యోతి సంస్థల సిఇఓ, మాజీ డిజిపి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**దానం , కడియంలపై తీర్పు రిజర్వ్**

**హైదరాబాద్,మార్చి 7 (పిసిడబ్ల్యూన్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు చివరిదశకు చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు శనివారంతో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.





ప్రధానంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది. ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉంచారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటించింది.

# 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గడువు ముగిసిపో యిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు.దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు.

ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. టాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు.డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభు త్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్య వంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతినే అవమానిస్తారా ?

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది సిగ్గుచేటని, మునుపెన్నడూ జరగలేదని టీఎంసీ పైన, మమతా బెనర్జీ ప్రభుత్వంపైన మండిపడ్డారు. 'ఇది సిగ్గుచేటు వ్యవహారం. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతకపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ చర్య ఉంది. గిరిజన కమ్యూనిటీకి చెందిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజల మనసుల్లో ఆపార దుఃఖాన్ని కలిగించింది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని హద్దులు అతిక్రమించిందనీ, రాష్ట్రపతికి జరిగిన అవమానానికి ప్రభుత్వ యంత్రాగానిదే బాధ్యత అని అన్నారు.ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు హాజరయ్యేందుకు రాష్ట్రపతి సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రపతికి ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, సీనియర్ అధికారులు కానీ స్వాగతం పలకాల్సి ఉంది. అయితే అధికారికంగా స్వాగతించడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు. ముందుగా అనుకున్న సదస్సు వేదికకు భద్రతా కారణాలతో ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వలేదు. ఈ పరిణామాలపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. దీనికి కారణం ఏమిటో వారికే తెలియాలని, అయితే తనపై మమత ప్రభుత్వంపై ఎలాంటి ద్వేషంలేదని, ఆమె తనకు సోదరితో సమానమని అన్నారు. తాను కూడా బెంగాల్ కూతుర్నేనని గుర్తుచేశారు.

# కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్ షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్ కుమార్ కోర్టుకు వివరించారు. కాగా, సికింద్రాబాద్‌కు చెందిన విజయ భాస్కర్‌రెడ్డిని టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితుడిగా(ఏ34) చేరుస్తూ గత నవంబరు 23న నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. అర్హత లేని డెయిరీలకు సహకరించడం ద్వారా ఆయా సంస్థల నుంచి ఆయన భారీగా లబ్ది పొందారని సిట్ తెలిపింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ.2.50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది. ఆల్ఫా డెయిరీ ప్రతినిధుల నుంచి 8 గ్రా ముల గోల్డ్ కాయిన్.. వైష్ణవి, భోలేబాబా, మాల్‌గంగా, ప్రీమియర్ ఫుడ్స్ తదితర డెయిరీల నుంచి హైదరాబాద్‌లోని హవాలా ఏజంట్ ద్వారా మొత్తం రూ.83 లక్షలు లంచంగా తీసుకున్నారని ఆరోపించింది.

# శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

(మొదటి పేజీ తరువాయి)

అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. ‑ూష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు.

# నేడు ఇంద్రకీలాద్రిలో మహాకుంభాభిషేకం

**విజయవాడ,మార్చి 7 2026 (పిసిడబ్ల్యూన్యూస్):** మహా కుంభాభిషేకం సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి అచ్చెన్నాయుడు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు దేవస్థానం అధికారులు. అమ్మవారి దర్శనానంతరం కంచి కామకోటి పీఠాధిపతులను హోం మంత్రి అనిత కలిశారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారిని ఎన్నిసార్లు దర్శించుకున్నా తనివి తీరదని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మహా కుంభాభిషేకం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈరోజు, రేపు అంతరాలయ దర్శనం నిలిపివేస్తారని అన్నారు. ప్రతి 12 ఏళ్లకు వచ్చే ఈ మహా కుంభాభిషేకం మహోత్సవాన్ని వీక్షించేందుకు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేక మహోత్సవాలు రెండోరోజుకు చేరుకున్నాయి. రేపు (ఆదివారం) ఉదయం 9:34 గంటలకు ప్రధాన ఘట్టమైన కుంభాభిషేకం జరగనుంది. మహో త్సవాల్లో భాగంగా కంచి పీఠాధిపతి శంకర జయేంద్ర సరస్వతి కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ



**హైదరాబాద్,మార్చి 7 (పిసిడబ్ల్యూన్యూస్):** మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ పై వెళుతున్న జిష్ణు దేవ్ వర్మని లోక్ భవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఆయనతో పలు అంశాలను పంచుకున్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్ధిలో భాగమైనందుకు అభినందించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు. తెలంగాణకు శుక్లా రానున్నారు.

# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా: మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, మార్చి 7 (పిసిడబ్ల్యూన్యూస్):** ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మెగా జాబ్ నిర్వహించడం జరిగినది మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ కి చెందిన ప్రముఖ సంస్థలు, కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగులకు వివిధ రకాలుగా ఇంటర్వ్యూలు నిర్వహించగా అర్హత సాధించిన వారికి వారి వారి కంపెనీలో వారి విద్య అర్హతకు తగ్గ ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి సీతక్క చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జాబ్ మేళాకి వచ్చిన కంపెనీల వారికి అభినందించి ఉద్యోగాలు సాధించిన వారిని మంత్రి సీతక్క అభినందించారు. అలాగే ఉద్యోగాలు రాని వారు నిరాశ చెందకుండా తదుపరి లక్ష్యాన్ని సాధించే వరకు కృషి చేయాలని అన్నారు. ములుగు డిగ్రీ కళాశాలలో




మెగా జాబ్ మేళా నిర్వహించిన డిగ్రీ కళాశాల వారిని మంత్రి సీతక్క అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, రవాణా శాఖ స్టేట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు





# కంటాత్మకూర్ గ్రామ శివారు నుండి అక్రమ మొరం తరలింపు..

**నడికూడ,మార్చి 7 2026 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం లోని కంటాత్మకూర్ గ్రామ శివారు నుండి హనంకొండ పట్టణానికి అక్రమ మొరం తరలింపు జరుగుతుంది. టిప్పర్ లతో ఏదేచ్ఛగా తరలిస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదనే పలువురు వాపోతున్నారు.. ప్రైవేట్ కాంటాక్ట్ పనులకు మొరం కావాలంటే రెవెన్యూ, మైనింగ్ శాఖ నుండి అనుమతులు పొంది వారు నిర్దేశించిన ప్రాంతం నుండి తీయాల్సి ఉంటుంది.. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్నారు.. మండలంలో ఉన్న కొందరికి చేతులు తడిపి ఈ అక్రమ మార్గానికి అడ్డు లేకుండా చేసుకొని అక్రమ రవాణా సాగిస్తున్నారనే ఆరోపణలు మండలంలో వినిపిస్తున్నాయి. ఎవరైనా అడిగితే బెదిరింపులు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.అధికారులు కూడా చూసి చూడనట్టుగా వ్యవహరించడం పై



ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పగలు రాత్రి జేసిబీ లతో మొరం తవ్వుతూ టిప్పర్ లతో పట్టణాలకు తరలిస్తూ లూటి చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా విలువ గల మట్టిని కొందరి అండ దండలతో రవాణా సాగించడం పలువురు ఆగ్రహానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా రవాణా కు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.



# ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**ఖమ్మం రూరల్,మార్చి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జగదీష్,సర్పంచ్ బండి సతీష్,ఉప సర్పంచ్ షేక్ దావూద్,మాజీ ఏఏపిసి చైర్మన్ పప్పుల విజయ,మాజీ ఎస్ ఎం సి చైర్మన్ పప్పుల రమణ,మాజీ జెడ్పీటీసీ పెరుమాళ్లపల్లి మోహనరావు లు మాట్లాడుతూ... విద్యార్థులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు ప్రతి సంవత్సరం కల్పిస్తున్నామని,గత ఏడాది 10వ తరగతి లో 100శాతం ఉత్తీర్ణత సాధించామని వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం ప్రోత్సాహకాలను,నగదు బహుమతులను అందజేశామని, ఈ సంవత్సరం



కూడా మంచిగా చదువుకొని గ్రామానికి,గురువులకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పప్పుల రమాదేవి రిటైర్డ్ ఉద్యోగి ప్రతి సంవత్సరంలానే ఈసారి కూడా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు ,పెన్నులు అందించారు. గతేడాది ఉత్తీర్ణత సాధించిన మొదటి,రెండవ,మూడవ స్థానంలోని విద్యార్థులకు మాజీ జెడ్పీటీసీ మోహనరావు 3వేల 500 నగదును అందజేశారు. 2వ వార్డు సభ్యులు తంగెళ్లపల్లి నారాయణమ్మ విద్యార్థులకు కంపాస్ బాక్స్, స్కేల్స్,పెన్సిల్స్ అందజేశారు. అలాగే



కొత్తగా ఎన్నికైన ఏఏ పిసి చైర్మన్ రమాదేవి కి స్వాగతం పలుకుతూ మాజీ చైర్మన్ విజయకు వీడ్కోలు సన్మానం చేసిన అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగులమీరా, సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్,రిటైర్డ్ ఆర్.ఐ. కనకయ్య,ఉపాధ్యాయులు సతీష్,పార్వతి, కమల,వార్డు సభ్యులు కందుల భాస్కర్,గుండె తిరపయ్య, మోత్కురి లక్ష్మయ్య,విద్యార్థిని, విద్యార్థులు ,ఆఫీస్ సబార్డినేట్ రఫీ గ్రామస్థులు పాల్గొన్నారు.

# అగ్నిమాపకాలపై విద్యార్థులకు అవగాహన.. ప్రాక్టికల్ డెమోతో ఫైర్ సిబ్బంది సూచనలు

**ఏటూరునాగారం,మార్చి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో శనివారం అగ్నిమాపకాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం జిల్లా ఫైర్ ఆఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ పరికరాలను సురక్షితంగా వినియోగించుకోవాలని, గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. ఇళ్లలో, కార్యాలయాల్లో అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవడం అవసరమని చెప్పారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 నంబర్‌కు ఫోన్ చేసి అగ్నిమాపక సిబ్బందికి





సమాచారం ఇవ్వాలని తెలిపారు. వంట గదిలో వంట చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వంట పూర్తయిన వెంటనే గ్యాస్ సిలిండర్‌ను ఆఫ్ చేయాలని విద్యార్థులకు వివరించారు. అలాగే గ్యాస్ సిలిండర్‌లో మంటలు చెలరేగినప్పుడు భయపడకుండా బకెట్ లేదా మందపాటి వస్త్రంతో కప్పివేస్తే మంటలు ఆరిపోతాయని తెలిపారు. ఈ విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రాక్టికల్ డెమో ద్వారా చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్, నగావత్ కిరణ్, ప్రధానోపాధ్యాయురాలు అశ్విని జ్యోతి, ఉపాధ్యాయులు అనూష, శ్రావణి, పుష్పలత, జబీనా, నాగేంద్రమ్మ, మాధవి, అక్షయతో పాటు ఫైర్ సిబ్బంది పి.శ్రీనివాస్, సి.హెచ్. రవికుమార్, ఆర్. అనిల్, ఎన్. శ్రవణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# ములుగు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా...

- అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క



**ములుగు జిల్లా, మార్చి 7 2026 (పి సి డబ్ల్యూ న్యూస్ ):** నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో శనివారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేశామని, పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే 15 కోట్ల రూపాయలతో టెండర్లు జరిగాయని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగకల్యాణి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, 5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిళ్ళ దివ్య సుజన్, వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లింగాల తిరుపతి.



**నడికూడ,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన లింగాల తిరుపతిని నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భాష బోయిన రవీందర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం యొక్క నిబంధనలకు లోబడి సంఘ సభ్యులను విస్తరించుకుంటూ తెలంగాణ ప్రజల అలాగే ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చుటకు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కొరకు ఆత్మగౌరవం సంక్షేమం కొరకు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకీ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు రవీందర్ యాదవ్ కు అలాగే నా నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం






**నడికూడ,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులందరికీ నడికూడ ఎంపీడీఓ రామకృష్ణ తహసీల్దార్ రాణి కి ఈ జి ఎస్ ఏపీవో విద్యావతి, సీనియర్ సహాయకులు సరోజన, పంచాయతీ కార్యదర్శులు భార్గవి,కరుణ,స్వప్న, వెన్నెల,శ్రావ్య, మరియు టి ఏ లు కుసుమ,స్వప్న,రాధిక, అంగన్వాడీ వారికి కూడ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి ఎల్ పి ఓ రవిబాబు విచ్చేసి మాట్లాడుతూ... మహిళలు అందరు కూడ పురుషులతో పాటు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంటున్నారని ప్రతి కుటుంబంలో వారి మగ పిల్లలకి ఆడపిల్లలను, స్త్రీలను గౌరవించే సంస్కారాన్ని నేర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ రజనీకాంత్,అన్ని గ్రామాల కార్యదర్శులు,మరియు ఫీల్డ్ అసిస్టెంట్స్,ఈ జి ఎస్ సిబ్బంది, మినిస్టర్ సిబ్బంది కార్యాలయ సిబ్బంది గోవిందు నవీన్ కుమార్ దొంతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీరోల్‌లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**సీరోల్ , మార్చి7 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలంలో గౌరవ శాసనసభ్యులు డోర్నకల్ నియోజకవర్గం వారు కల్యాణ లక్ష్మి పథకం కింద మంజూరు చేసిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీరోల్‌లోని శ్రీశ్రీ రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 34 కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు పెద్ద ఎత్తున సహాయం అందుతోందని తెలిపారు. ముఖ్యంగా కల్యాణ లక్ష్మి వంటి పథకాలు ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్, సీరోల్ మండలంలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచులు, తహసీల్దార్, పున్నం చందర్,ఎంపీడీవో, వివిధశాఖలఅధికారులు,లబ్ధిదారులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి..

● మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి ● పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందుకు హాజరైన మున్సిపల్ కమిషనర్, ఎంఐఎం నేత గులాం అహ్మద్, పలువురు మత పెద్దలు





**కరీంనగర్ టౌన్ మార్చి 07(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయనీ... గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా మారుతాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. శనివారం జిల్లా పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు మత పెద్దలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఖర్జూర వండ్లు, డ్రైఫ్రూట్స్ ఏర్పాటు చేసి రోజాను విరమింపజేశారు. ఈసందర్భంగా ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, హిందూ ముస్లిం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరావీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. సనిషి జీవితంలో సంపాదన, డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు. ఏడాదిలో 11 నెలలు తమ కోసం, ఒక నెల రమాజన్ మాసం మొత్తం అల్లాహ్ కోసం కేటాయించి, చిన్న తప్పు చేయకుండా, చెడుకు దూరంగా ఉండి పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించడం అంటే ఏకేశ్వరుడైన అల్లాహ్ కరుణా కటాక్షములు పొందడమేనన్నారు. అనంతరం ఇస్తార్ విందు ఇచ్చిన పోలీసు కమిషనర్ గౌస్ అలంను పూలమాలలు, శాలువాతో ఇస్లామీయ సంప్రదాయ బద్ధంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మత పెద్ద అలీముద్దీన్ నిజామీ, గఫార్, ముస్లిం కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబవుతున్న సుగుటూరు గంగమ్మ ఆలయం



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు సుగుటూరు గంగమ్మ జాతర సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. గంగమ్మ అమ్మవారిని కొలువుదీర్చే గర్భాలయానికి శనివారం రంగులు వేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్యాలెస్ ఆవరణంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పిచ్చి మొక్కలను తొలగించారు.

# పుంగనూరు కోర్టును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా జడ్జి అరుణసారిక....






**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టును జిల్లా జడ్జ్ అరుణ సారిక శనివారం ఆకస్మికతనికి నిర్వహించి రికార్డులను తనిఖీ చేశారు. పుంగనూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చెన్నకేశవులు పలు సమస్యలపై జిల్లా జడ్జికి వినతి పత్రం సమర్పించారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ న్యాయమూర్తుల బదిలీ త్వరలోనే జరుగుతుందని, సిబ్బంది నియామకానికి చర్యలను తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిపి సురేష్ బాబు, న్యాయవాదులు వీర మోహన్ రెడ్డి, బాలాజీ కుమార్ శివప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వెంపటి అన్నపూర్ణమ్మకు మున్నూరు కాపు నాయకుల ఘన నివాళులు





**ఖమ్మం, ప్రతినిధి మార్చి7 (పిసిడబ్ల్యూ న్యూస్):** వెంపటి అన్నపూర్ణమ్మ దిశదిన కర్మ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, మున్నూరుకాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు హాజరై అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, సామాజిక సేవల పట్ల చూపిన నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. ఆమె సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాలలో నిలిచిపోతాయని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంపటి సురేందర్, వెంపటి వెంకటేశ్వర్లు, వెంపటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నపూర్ణమ్మ గారి సేవలను స్మరించుకుంటూ ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు.

# కురిక్యాలవరద కాలువను పరిశీలించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



**గంగాధర మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ను వాటర్ హబ్ గా మార్చడం జరిగిందని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లో కురిక్యాల లో ఉన్న వరద కాలువని మాజీ మంత్రి హరీష్ రావు, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ ఇతర బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి వరద కాలువను పరిశీలించారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఇప్పుడున్న ఈ నిముషానికి వరద కాలువ నీళ్లు కాళేశ్వరం నీళ్లు కాదా అన్నారు. చొప్పదండి జగిత్యాల మెట్టుపల్లి, బాల్కొండ నియోజకవర్గం లకు కాళేశ్వరం తోనే నీళ్లు అందించామన్నారు. వరద కాలువలో నీళ్లు కాలేశ్వరం కాదా దీని పై పండిన పంట కాళేశ్వరం నీళ్లు కాదా అని హరీష్ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు రెండున్నర సంవత్సరాల నుండి రెండు రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. మెదక్, సిద్ధిపేట, కరీంనగర్, సిరిసిల్ల లోవి కాళేశ్వరం నీళ్లు కాని, మంత్రులు కాళేశ్వరందు అసత్య ప్రచారం చేస్తున్నారు.వరద కాలువ క్రింద ఉండే రైతులకి మొక్క వేసుకుందామన్న నీరు లేని పరిస్థితి కాని కాళేశ్వరం నీళ్లతో వరద కాలువ క్రింద సంవత్సరానికి రెండు పంటలు పండిస్తున్నారని అన్నారు. వరద కాలువను జీవ నదిగా మార్చినది కేసి ఆర్ ప్రభుత్వం అని తెలిపారు. 96% గౌరవెల్లి ప్రాజెక్ట్ బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్మించింది. రెండున్నర సంవత్సరాల నుండి ముఖ్యమంత్రి మాటల చెప్పుడు తప్ప కొద్దిగా మట్టి తీసిన దాఖలాలు లేవు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.

# ఘనంగా శని దేవత మందిర ప్రతిష్టాపన మహోత్సవం...





**కొమరం భీమ్,మార్చ్7(పీసీడబ్ల్యూ న్యూస్):** కొమరం భీం జిల్లా లోని ఆసిఫాబాద్ నేషనల్ హైవే మార్గంలో స్థానిక నివాసి సిద్ధం శెట్టి సుహాసిని సంతోష్ ల ఆధ్వర్యంలో నిర్మించిన శని దేవత ఆలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణలతో, వివిధ పూజా, హోమ కార్యక్రమాలతో శని దేవతా ప్రతిష్టాపన వేడుకలు కన్నుల పండుగ గా నిర్వహించారు. దేవాలయ ప్రతిష్టాపన సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఆసిఫాబాద్ సర్పంచ్ బురుస పోచం,సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ బృందం, వివిధ ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగస్తులు, న్యాయవాదులు,కాంగ్రెస్ నాయకులు చిన్న మల్లన్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆర్యవైశ్య సమాజం జిల్లా అధ్యక్షులు రాజ కొండ నాగేశ్వరరావు, చల్వేర్ సత్యనారాయణ బృందం, రాష్ట్రీయ సంఘ ఆసిఫాబాద్ ఖండ వ్యవస్థ ప్రముఖ వేణుగోపాల్,ఆర్ఎస్ఎస్ సంపర్కు నాగుల శ్రీనివాస్, పలువురు హిందూ సంస్థ నాయకులు, హిందూ బంధువులు , అశేష సంఖ్యలు తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఇట్టి శనిదేవత ఆలయాన్ని నిర్మించి హిందూ బంధువులకు దారాదత్తం చేసినందుకు సిద్ధం శెట్టి సుహాసిని సంతోష్ కుటుంబ సభ్యులకు జిల్లా ఆర్యవైశ్య సమయం శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా అంతర్గత శక్తిని గుర్తుచేసే పండుగే మహిళా దినోత్సవం

● మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి:డా. వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి



**హైదరాబాద్ మార్చి07(పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మహిళా అంతర్గత శక్తిని గుర్తు చేసే పండుగన్నారు.డా.వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల పోరాటాలు, విజయాలను స్మరించే రోజని, భారతదేశంలో సరోజినీ నాయుడు, దుర్గాబాయి దేశముఖ్ వంటి నాయకుల పోరాటాలు ఈ దినోత్సవానికి స్ఫూర్తిని గుర్తు చేస్తూనే తెలంగాణ మహిళా సోదరిమనులందరికీ డా.వి. శ్రీవాణి చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్ & చైర్పర్సన్గా మహిళా హక్కుల కోసం పోరాడుతూ, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన సందర్భాలు నెమరేసుకున్నారు. ఈ దినోత్సవం మహిళలకు ఓటు హక్కు, సమాన జీతం, భద్రత వంటి హక్కుల కోసం పోరాటానికి పునాదన్నారు. మహిళా అంతర్గత శక్తిని గుర్తు చేసే పండుగని, మహిళా అంటే కేవలం కుటుంబాలకు మూలం కాదని, సమాజాన్ని ముందుకు నడిపే శక్తంటూ కొనియాడారు.భారత్లో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం 40% మాత్రమే ఉందని , లోక్సభలో 13.6% మంది మహిళలు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాజకీయ, ఆర్థిక రంగాల్లో మహిళలు ఇంకా వెనుకబడి ఉన్నారు కానీ విద్య, వైద్య రంగాల్లో సాధిస్తున్న ప్రగతి గమనార్హమన్నారు.తెలంగాణలో మహిళా హక్కుల కోసం మహిళలు ఎదుర్కొంటున్న అన్యాయాలను, ఇబ్బందులను ఎదిరించడానికి మన హ్యూమన్ రైట్స్ ఫోరం వంటి సంస్థలు ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటాయని భరోసానిచ్చారు. మీ గొంతుకను బలపరచుకోండి,చట్టాలను తెలుసుకోండి, సోదరీమణులను ఐక్యం చేయండంటూ పిలుపునిచ్చారు.ఒక మహిళను బలపరుస్తే కుటుంబం, సమాజం బలపడుతాయని, మహిళలు ముందుకు సాగాలని, సమాజం సహకరించాలని, భవిష్యత్ కోసం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ విద్యను సాధనంగా చేసుకుని, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని, మీలో ఉన్న ప్రతిభకు అవకాశాలు వస్తాయని, మా ఫోరం మీలో కొత్త నాయకులను తీర్చిదిద్దుతుందని మనం అందరం కలిసి లింగ వివక్ష లేని సమాజం నిర్మించాలంటూ, సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం బలమైన సమాజాన్ని నిర్మిద్దామని డా. వి. శ్రీవాణి చౌదరి పిలుపునిచ్చారు.

# పెగడపల్లి సన్షైన్ లార్నింగ్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక



**పెద్దపల్లి ,మార్చి 7 2026 (పిసిడబ్ల్యూన్యూస్):** తేదీ 02-03-2026న ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో అండర్-10, అండర్-13, అండర్-15 విభాగాల్లో పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో అండర్-10 విభాగంలో పెగడపల్లి సన్షైన్ లార్నింగ్ స్కూల్ విద్యార్థి కోడారి శ్రీహన్ష్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు మార్చి 8న హైదరాబాద్లో నిర్వహించబడనున్నాయి.ఈ విషయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, నిర్వాహకులు అభిషేక్, మహేందర్, సంతోష్ మరియు కోచ్ రేగళ్ల రవి తెలిపారు.విద్యార్థి సాధించిన ఈ విజయానికి సన్షైన్ లార్నింగ్ స్కూల్ పెగడపల్లి కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసి, రాష్ట్రస్థాయి పోటీలలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఎడ్ల అనిల్ అనూష్ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్



**గంగాధర మార్చి 7(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు ఎడ్ల అనిల్ - అనుష్ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో 90 జట్లు పాల్గొనగ ఈ రోజు తుది పోరు ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిధి గా గౌరవ సిద్దిపేట ఎమ్మెల్యే ,మాజీ రాష్ట్ర మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు విచ్చేసి బహుమతులు మొదటి బహుమతి ప్రదానం చేయడం జరిగింది . మాల్యాల్ ,రెండవ బహుమతి గంగాధర క్రికెట్ అసోసియేషన్,మూడవ బహుమతి శ్రీహరి సోల్జర్స్, నాలుగవ బహుమతి రామడుగు రాయల్స్ నిలిచారు .ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సంకే రవి శంకర్,కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి వి రామకృష్ణ ,వీర్ల వెంకటేశ్వర్లు , మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఠాగూర్ ,క్రీడాకారులు,పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,ప్రేక్షకులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదుగాలి

- విద్యార్థులు ప్రణాళికతో చదివితే విజయం సాధించవచ్చు



**గంగాధర మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నరేంద్ర విద్యాలయం ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఎదుగాలని నరేంద్ర విద్యాలయం హై స్కూల్ యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. పాఠశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా, ఉత్తమ క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చున్నారు. విద్యార్థులు తల్లితండ్రుల పట్ల, పెద్దల పట్ల గౌరవంగా ఉండాలన్నారు. చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహం గా గడిపారు. డాన్స్ స్టెప్పులతో తల్లితండ్రులను ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపధ్యాయ బృందం, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# శివాలయం, గంగమ్మల ఆలయాలను దర్శించుకున్న జిల్లా జడ్జి అరుణ సారిక



**చిత్తూరు జిల్లా ,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిత్తూరు జిల్లా జడ్జి అరుణ సారిక చిత్తూరు జిల్లాలోని పలు దేవాలయాలను సందర్శించారు. చౌడేపల్లి మండల కేంద్రంలోని శివాలయం, అదేవిధంగా శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాలను సందర్శించారు. శివాలయంలో అర్చకులు, బోయకొండలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం న్యాయమూర్తిని సాదరంగా ఆహ్వానించి స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ఆయా ఆలయాలలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు.

# మహిళా శక్తికి పట్టాభిషేకం మహిళా దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు






**ఏటూరు నాగారం,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కళాశాల విద్యార్థినుల ఆత్మీయ ఆహ్వానం మేరకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గౌరవనీయులు శ్రీమతి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక వన్నె చేకూర్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. ఆడపిల్లలు ఆత్మవిశ్వాసాన్ని ఆభరణంగా ధరించి ఉన్నత చదువులు అభ్యసిస్తూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థినులు స్వయంగా ఆహ్వానించి ఇంతటి గౌరవాన్ని అందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు.మహిళా దినోత్సవాన్ని స్మరణీయంగా నిలిపేందుకు సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు కళాశాల ప్రధాన ద్వారం ఎదుట మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రతి విద్యార్థిని పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను స్వీకరించి ప్రకృతిని ప్రేమిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబును శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, వందలాది మంది విద్యార్థినులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కర్ర రవీందర్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కొండాయి చిన్ని, దేపాక శ్రీరాములు, వావిలాల రామ్ నర్సయ్య, కటుకూరి రాఖీ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమదేవి బొడ్రాయి వద్ద ప్రమాదకరంగా ఊగిసలాడుతున్న బోర్డు కోతుల అల్లరితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**ఏటూరు నాగారం,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని రాణి రుద్రమదేవి బొడ్రాయి వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్డు ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. బోర్డు సరిగా బిగించకపోవడంతో పాటు కోతులు తరచూ దానిపైకి ఎక్కి ఊగడం వల్ల అది తీవ్రంగా కదులుతూ ఎప్పుడు కింద పడుతుందోనన్న భయంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.స్థానికుల వివరాల ప్రకారం బోర్డుపై కోతులు ఎక్కి పట్టుకుని ఊగడం వల్ల అది మరింత బలహీనమై ప్రమాదకర స్థితికి చేరుకుంది. ప్రతిరోజూ ఆ ప్రాంతం గుండా వందలాది మంది ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో అక్కడి నుంచి వెళ్లే వారు భయంతోనే ప్రయాణం చేస్తున్నారు.ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు మరియు చిన్నపిల్లలు ఆ ప్రాంతం గుండా వెళ్లేటప్పుడు ప్రమాదం జరిగిపోతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా బోర్డు కింద పడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.ఈ సమస్యపై ఇప్పటివరకు గ్రామపంచాయతీ అధికారులు లేదా సంబంధిత శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న బోర్డును బిగించి మరమ్మతు చేయాలని లేదా పూర్తిగా తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ప్రజల భద్రతను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రణాళికతో చదివితే పదిలో మంచి ఫలితాలు: పటాలపై పట్టు అవసరం :పాండు నాయక్



**యాచారం మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదో తరగతి పరీక్షల్లో సామాజిక శాస్త్రంలో మంచి ఫలితాలు సాధించాలంటే పటాలపై అవగాహన పెంపొందించుకోవాలని గురుకుల పాఠశాల సీనియర్ సామాజిక శాస్త్ర అధ్యాపకులు కె. పాండు నాయక్ తెలిపారు. సామాజిక శాస్త్ర పటాలలో ప్రదేశాలను గుర్తించడం పై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక జిల్లాలు, దేశ పటంలో నదులు, సముద్రాలు, పీఠభూములను గుర్తించే నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు.చరిత్ర, ఆర్థిక వ్యవస్థపై అవగాహన అవసరంప్రపంచ పటంలో అమెరికా, ఇరాన్, పశ్చిమ ఆసియా దేశాలను గుర్తించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే భారతదేశ చరిత్ర, ఆర్థిక వ్యవస్థ, భౌగోళిక పరిస్థితులు, రాజకీయ వ్యవస్థ, భారత ఎన్నికల సంఘం, ఇతర దేశాలతో ఉన్న వాణిజ్య ఒప్పందాలపై అవగాహన పెంపొందించుకుంటే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు. ప్రణాళికతో చదివితే పదో తరగతిలో పై మెట్టు చేరుకోవచ్చని ఆయన సూచించారు.

# ఖమ్మం జిల్లాలో ఘనంగా ప్రారంభమైన బీజేపీ మండల ప్రశిక్షణ శిబిరాలు

**పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026: దిశానిర్దేశం చేసిన రాష్ట్ర నాయకులు**

**సమర్థులైన కార్యకర్తలే లక్ష్యంగా.. బీజేపీ శిక్షణా తరగతులకు విశేష స్పందన**

**పంచ పరివర్తనలు, వికసిత్ భారత్ అజెండాతో క్షేత్రస్థాయికి బీజేపీ**

**కొణిజర్ల, నేలకొండపల్లి, ఖమ్మంలలో ఉత్సాహంగా బీజేపీ శిక్షణా కార్యక్రమాలు.**





**ఖమ్మం, ప్రతినిధి మార్చి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ - 2026' మండల స్థాయి ప్రశిక్షణ శిబిరాలు శనివారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఖమ్మం రెండో పట్టణం, కొణిజర్ల, నేలకొండపల్లి మండలాల్లో ఈ శిక్షణా తరగతులకు శ్రీకారం చుట్టారు. సమర్థులైన కార్యకర్తలను తీర్చిదిద్ది, శక్తివంతమైన సంఘటనను నిర్మించడమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర శాఖ ఈ మహాభియాన్ ను ముందుకు తీసుకువెళుతోంది. ఈ నెల చివరి వరకు నిరంతరాయంగా కొనసాగనున్న ఈ శిక్షణా కార్యక్రమాలకు ఆయా మండలాల పరిధిలోని నాయకులు, ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతూ రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమాలకు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ ప్రశిక్షణ తరగతులు అత్యంత పవిత్రంగా, పార్టీ సంప్రదాయాల ప్రకారం ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతులకు ముందుగా నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అందరూ సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కొణిజర్లలో జరిగిన శిక్షణ తరగతులకు బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు హాజరయ్యారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వర్లు, గల్లా సత్యనారాయణ, మేకల నాగేందర్, మందడపు సుబ్బారావు , కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గుత్తా వెంకటేశ్వర్లు, నాయుడు రాఘవరావు, నున్నా రవికుమార్, వీరెల్లి రాజేష్, రవి రాథోడ్, విజయ రెడ్డి, శ్యామ్ రాథోడ్ , వేల్పుల సుధాకర్ తదితర ప్రముఖులు ఈ శిబిరాల్లో పాల్గొన్నారు. వీరంతా తమకు కేటాయించిన ప్రత్యేక అంశాలపై లోతైన విశ్లేషణలతో కూడిన శిక్షణను కార్యకర్తలకు అందించారు.ఈ శిక్షణా శిబిరాల్లో కార్యకర్తలకు రాజకీయ, సామాజిక, సైద్ధాంతిక అంశాలపై పూర్తి అవగాహన కల్పించేలా ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. ప్రధానంగా సమాజంలో తీసుకురావాల్సిన 'పంచ పరివర్తనలు' అనే అంశంపై ఈ తరగతుల్లో ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ అవగాహన, కుటుంబ చైతన్యం, పౌరుల విధులు వంటి కీలక విషయాల ఆవశ్యకతను వివరిస్తున్నారు. వీటితో పాటు బీజేపీ చరిత్ర-వికాసం, పార్టీ సైద్ధాంతిక భూమిక, కార్యపద్ధతి, భవిష్యత్తులో దృష్టి సారించాల్సిన కార్యవిస్తరణ, బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన మార్గనిర్దేశం చేస్తున్నారు. ఆధునిక కాలానికి అనుగుణంగా డిజిటల్ రంగంలో రాణించేందుకు సోషల్ మీడియా, ఐటీ సేవలు, నమో యాప్, సరళ్ యాప్ ల వినియోగంపై సాంకేతిక మెళకువలను సైతం ఈ మహాభియాన్ లో భాగంగా అందిస్తున్నారు.అంత్యోదయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి చేరేలా చూడటంలో కార్యకర్తల పాత్రను ఈ శిబిరాల్లో ప్రధానంగా వివరిస్తున్నారు. తద్వారా సమాజంలో అంత్యోదయ ద్వారా సంతుష్టతను ఎలా సాధించవచ్చో నాయకులు సోదాహరణంగా బోధించారు. అలాగే వికసిత్ భారత్ సాధనలో మన ముందున్న సవాళ్లు, ఆ దిశగా బీజేపీ పోషించాల్సిన కీలక పాత్ర, మీడియా సంబంధాలు తదితర సమకాలీన అంశాలపై విస్తృతమైన చర్చలు జరుపుతున్నారు. జాతీయవాద భావజాలాన్ని అట్టడుగు స్థాయికి తీసుకువెళ్లి, రాబోయే సవాళ్లను ధీటుగా ఎదుర్కొనేలా ప్రతి కార్యకర్తను ఒక సైనికుడిలా తీర్చిదిద్దేందుకు ఈ ప్రశిక్షణ శిబిరం ఒక బలమైన వేదికగా నిలుస్తోందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కార్యకర్తల వికాసమే పార్టీ వికాసమని నమ్ముతూ, ఈ నెలాఖరు వరకు జరిగే ఈ తరగతుల ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా నాయకత్వం అడుగులు వేస్తోంది.

# ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం

**- వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి.**

**- ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఏ.ఐ.వై.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ, పి.డి.ఎస్.యు, యూ.ఎస్.ఎఫ్.ఐ, వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా**




**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం. వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలనీ ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల రామకృష్ణ, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకుడు చింతల రమేష్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్, పి.డి.ఎస్.య జిల్లా అధ్యక్షుడు మస్తాన్, యూ.ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ లు డిమాండ్ చేశారుస్థానిక ఖమ్మంలోని ఖాజీపుర ప్రభుత్వ హై స్కూల్ లో విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హిందీ బోధిస్తున్న హర్షద్ అనే ఉపాధ్యాయుడునీ వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేస్తూ ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఏ.ఐ.వై.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ, పి.డి.ఎస్.యు, యూ.ఎస్.ఎఫ్.ఐ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు నినాదాలు చేస్తూ శనివారం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల రామకృష్ణ, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకుడు చింతల రమేష్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్, పి.డి.ఎస్.య జిల్లా అధ్యక్షుడు మస్తాన్, యూ.ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ లు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, ప్రైవేట్ భాగాలపై చేతులు వేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడటం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం అని అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలనీ, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బుర్రా మనోజ్, పి.డి.ఎస్.యు జిల్లా నాయకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దొనబండ గ్రామ సెక్రటరీపై గ్రామస్తుల ఆగ్రహం



**కొత్త సెక్రటరీ నియామకం కోరుతూ ఫిర్యాదు**

**రఘునాథపాలెం, మార్చి 7 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం దొనబండ గ్రామంలో గ్రామ సెక్రటరీ కాంపాటి ఎల్లదుర్గ వ్యవహార శైలి పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆరోపిస్తూ వెంటనే ఆమెను మార్చి కొత్త సెక్రటరీని నియమించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామ సెక్రటరీ కాంపాటి ఎల్లదుర్గ గ్రామానికి తరచూ హాజరు కావడం లేదని, వారంలో రెండు మూడు రోజులు మాత్రమే కనిపిస్తున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధి పనులపై వార్డు సభ్యులతో సమావేశాలు నిర్వహించకపోవడం, తీర్మానాలు తీసుకోకపోవడం వల్ల పలు పనులు నిలిచిపోయాయని చెప్పారు. కొన్ని వార్డుల్లో ప్రతిపాదించిన పనులను కూడా తిరస్కరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ సర్పంచ్ ఫోన్ చేసినా స్పందించకుండా అవమాన కరంగా మాట్లాడుతున్నారని, గతంలో చేసిన పనులకు తీర్మానం లేకుండానే బిల్లులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో రాజకీయాలు చేస్తూ అధికార దుర్వినియోగం చేస్తున్నారని కూడా గ్రామస్తులు విమర్శించారు.గ్రామంలో సాగునీటి సౌకర్యం లేక బోరింగ్ మరమ్మతుల కోసం గ్రామసభలో తీర్మానం చేయాలని వార్డు సభ్యులు కోరినా, ఆ రోజు గ్రామసభకు కూడా సెక్రటరీ హాజరు కాలేదని తెలిపారు. ఈ విధంగా సెక్రటరీ నిర్లక్ష్య ధోరణి కారణంగా గ్రామ అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు జిల్లా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు తెలిపారు. వెంటనే గ్రామ సెక్రటరీని మార్చి కొత్త సెక్రటరీని నియమించకపోతే కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు కమిషనర్ దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తామని హెచ్చరించారు.కావున ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఎస్.ఆచార్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్

**విలువలతో కూడిన జర్నలిజాన్ని నడిపిన వ్యక్తి ఎం.ఎస్.ఆచార్య, నాటి జర్నలిజానికి నేటి జర్నలిజానికి ఎంతో తేడా ఉంది మంత్రులు.**

**కాంగ్రెస్ పార్టీ హాయాంలోనే జర్నలిస్టులకు న్యాయం, సదుపాయాలు అందాయి మంత్రులు**

**మీడియాలోకి కార్పోరేట్ రంగం అడుగుపెట్టడం ప్రమాదకరం మంత్రి శ్రీధర్ బాబు.**

**విలువలతో కూడిన జర్నలిజం చేయండి మంత్రి పొన్నం**

**హైదరాబాద్ మార్చి07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ తెలంగాణ పోరాటయోదుడు, సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఎస్.ఆచార్య విగ్రహాన్ని హైదరాబాద్ లోని గోపనపల్లిలోని జర్నలిస్ట్ కాలనీలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఎం.ఎస్.ఆచార్య కుమారుడు మాడభూషి శ్రీధర్ రూపొందించిన ఈ విగ్రహాన్ని శిల్పి ఉపేంద్ర తయారు చేశారు. ఎం.ఎస్.ఆచార్య పేపర్ బాయ్ నుంచి ఎడిటర్ గా ఎదిగి జనధర్మ, వరంగల్ వాణి వంటి పత్రికలను నడిపి ఎన్నో అంశాలను వెలుగులోకి తీసుకొచ్చారనీ ఆయన లాంటి జర్నలిస్టులు నేటి తరం వారికి ఎంతో స్పూర్తి అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, పదిమందికి విషయాలు తెలియాలని తపించేవారన్నారు. ఎం.ఎస్.ఆచార్య వివిధ పత్రికల్లో పనిచేసి, అక్షరాన్ని నమ్ముకున్న వ్యక్తి గా, చరిత్రలోనిలబడే వ్యక్తిగా పేరుతెచ్చుకున్నారని అన్నారు. ఇక వారికుమారుడు మాడభూషి శ్రీధర్ కూడా వారి తండ్రి వదలిన విలువలను ముందుకు తీసుకువెళ్తున్నారని పేర్కొన్నారు.ఎం.ఎస్.ఆచార్య విగ్రహ ఆవిష్కరణ కు రావడం మాకు గొప్ప అవకాశమని చెప్పారు. అక్షరం అమ్ముడుపోయే వస్తువు కాదు సామాజిక చైతన్యం రావాలని, కొత్త తరం జర్నలిస్టు సోదరులకు అనేక అంశాలు ఇంకా నేర్చుకోవాలనీ, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా జర్నలిజం మారదు కూడదని ఆయన అభిప్రాయపడ్డారు. కార్పోరేట్ రంగం మీడియాలో అడుగుపెట్టడం శుభపరిణామం కాదనీ, అందర్ని డిక్టెట్ చేయడం, జర్నలిజాన్ని డిక్టేట్ చేయడం సరికాదని అన్నారు. జర్నలిజం ఫీల్డ్ లో కూడా రెడీమేడ్ కాకూడదనీ, గతంలో ఒక జర్నలిస్ట్ క్యారెక్టర్ చూస్తే ఒక ఇనిస్ట్యూట్ లా ఉండేదనీ నేడు ఆ పరిస్థితి లేకపోవడం శోచనీయమనీ, విలువలతో కూడిన జర్నలిజాన్ని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత నేటి తరం పై ఉందన్నారు. జనధర్మ పత్రిక మళ్లీ రావడం చాలా సంతోషకరమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



పేర్కొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో నాటి తరం నుంచి నేటి తరం వరకూ అందరికీ స్పూర్తిని అందించిన వ్యక్తి ఎం.ఎస్.ఆచార్య అని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో చిన్న పత్రికలు ఎంతో ప్రముఖపాత్రను పోషించాయనీ అందులో జనధర్మ, వరంగల్ వాణి చాలా కీలక పాత్ర పోషించాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరిపార్టీ అనీ జర్నలిస్టులకు న్యాయం చేస్తుందన్నారు. మేం ప్రజాస్వామ్యాన్ని విశ్వసించాము. అందుకే మేం ఇంతవరకూ పేపర్, ఛానల్ పెట్టలేదన్నారు.



జర్నలిస్టులు విమర్శలు చేయవచ్చు. కానీ విలువలతో కూడా విమర్శలు చేస్తే ఎవరీ ఇబ్బంది ఉండదనీ, ప్రముఖులను మార్గదర్శంగా తీసుకొని నేటి తరం మీడియా ముందుకు వెళ్లాలని పొన్నం ప్రభాకర్ కోరారు.మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎస్. ఆచార్య కేవలం వరంగల్ కే పరిమితం అయ్యారు, వారు హైదరాబాద్ లో ఉండి ఉంటే ఎక్కడో ఉండేవారన్నారు. వరంగల్ లో జర్నలిస్ట్ అంటే ఎం ఎస్ ఆచార్యగారే. ఆయన వద్ద చాలా మంది పనిచేశారు. వారి నుంచి ఎంతోమంది జర్నలిస్టులు ఎంతో నేర్చుకున్నారని అన్నారు. ఈ సొసైటీకి కూడా స్థలాలు వచ్చే విధంగా మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు. సొసైటీ అధ్యక్ష్యుడు బ్రహ్మాండభేరి గోపరాజు మాట్లాడుతూ...మంత్రులకు హౌసింగ్ సొసైటీ యొక్క పరిస్థితిని వివరించారు. కాంగ్రెస్ పార్టీ హాయాంలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చారనీ, వారి వల్లనే మూడు కాలనీ ఏర్పాడ్డాయని గుర్తు చేశారు. త్వరలోనే ఈ సొసైటీలోని నాన్ అలాటీస్ కు న్యాయం చేసే విధంగా మంత్రులు ప్రయత్నించాలని కోరారు. నాన్న చూపిన బాటలోనే నడిచానని, ఆయన వల్లనే నేను ఇంతటివాడిని అయ్యానని, వారి విగ్రహం ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని మాడభూషి శ్రీధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరిక్రిష్ణ, సీనియర్ జర్నలిస్టులు ఎన్. రామచంద్రమూర్తి, ధరూరి వెంకటాచారితో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు,కాలనీవాసులు, ఎం.ఎస్.ఆచార్య కుటుంబసభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## భూదాన్ భూముల్లో అక్రమంగా డబ్బులు వసూళ్లు చేసిన అరుగురిపై కేసులు నమోదు

**● సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి**

**సత్తుపల్లి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూదాన్ భూములు, ప్రభుత్వ భూముల్లో దురాక్రమణకు పాల్పడి భాదితుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి భూములను కేటాయించి మోసం చేసిన ఎన్కూర్ గ్రామానికి చెందిన పోనెబోయిన బేబీ, పోలెబోయిన ముత్తయ్య, కల్తి రామచంద్రయ్య, పడిగ యెర్రయ్య, షేక్ అక్తర్, కుంజా కృష్ణ పై కేసు నమోదు చేసినట్లు శనివారం సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీ హరి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూవెలుగుమట్లలోని సై నెం.147,148,149 వద్ద ప్రభుత్వ భూమిని ప్లాట్‌గా ఇచ్చి, ఫోన్ ద్వారా రూ.45000/- మొత్తాన్ని తీసుకొని మోసం చేశారని సత్తుపల్లి మండలం, కిస్టారం గ్రామానికి చెందిన గుడిమల్ల స్పందన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మా సంస్థ ద్వారా భూమి కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం పట్టా ఇచ్చేలా చేస్తామని, జిల్లా కలెక్టర్ ద్వారా మీ పేర్లపై ప్లాట్‌ను మీకు అందజేస్తామని, ప్రతి ప్లాట్ 100 గజాలు ఉంటుందని, వాటిని పంపిణీ చేయడానికి ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇస్తున్నామని, ప్లాట్లు లేని వారికి అలాంటి భూమి ప్లాట్లు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన కమిటీలో నేను కూడా సభ్యురాలిని మీకు అలాంటి ప్లాట్ కావాలంటే, మీరు కొంత డబ్బు చెల్లించాలని మోసపూరిత మాటలను నమ్మి రూ. 45000/- ఫోన్ పే చేసినట్లు తెలిపారు.

## సివిల్స్‌లో 793వ ర్యాంక్ సాధించిన దైనంపల్లి ప్రవీణ్‌కు అభినందనలు మంత్రి సీతక్క



**ఏటూరు నాగారం,మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలానికి చెందిన యువకుడు దైనంపల్లి ప్రవీణ్ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 793వ ర్యాంకు సాధించడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలకు చెందిన యువకుడు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా సుమారు 5.77 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడిన సివిల్స్ పరీక్షల్లో ప్రవీణ్ 793వ ర్యాంకు సాధించడం గొప్ప విషయం అని మంత్రి అన్నారు. ఈ విజయం ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.ప్రవీణ్ కుటుంబ నేపథ్యం ఎంతో కష్టసాధ్యమైంది. ఆయన తల్లిదండ్రులు పారిశుద్ధ కార్మికులు కాగా చిన్నతనంలోనే మరణించారు. అనంతరం నాయనమ్మ ఎల్లమ్మ పారిశుద్ధ కార్మికురాలిగా పనిచేస్తూ ప్రవీణ్‌తో పాటు అతని తమ్ముడు, చెల్లిని ఎంతో కష్టపడి చదివించి ముందుకు నడిపించారు. ఆ కష్టాలకు ఫలితంగా ప్రవీణ్ ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. నాయనమ్మ ఎల్లమ్మ చేసిన త్యాగం, పట్టుదల నిజంగా అభినందనీయం అని ఆమె అన్నారు.ఇక ప్రవీణ్ ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్1 పరీక్షల్లో 105వ ర్యాంకు సాధించి డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం శిక్షణ పొందుతూ ఉన్న ఆయన సివిల్స్‌లో కూడా ర్యాంకు సాధించడం ఆనందకర విషయమని మంత్రి తెలిపారు.తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ప్రతి ఒక్కరికీ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) శుభాకాంక్షలు తెలిపారు. యువత లక్ష్యసాధనకు కృషి చేస్తే ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించి విజయాన్ని అందుకోవచ్చని ఆమె సూచించారు.

## యువకుల మృతదేహాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**సత్తుపల్లి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిద్ధారం గ్రామానికి చెందిన గంధం మనోజ్ (18), గద్దల కార్తీక్ (20) మృతదేహాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. యువకుల అకాల మరణం చాలా దురదృష్టకరమని పేర్కొంటూ మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఈ కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యుల దుఃఖాన్ని పంచుకుంటూ వారికి మనోధైర్యం కల్పించారు.

## అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలతో 'గ్రావిటీ' ఔషధాలు









**ప్రపంచస్థాయి నమ్మకాన్ని చూరగొంటున్న గ్రావిటీ ఫార్మా**

**ఏడాదికి 1000 కోట్ల టాబ్లెట్లు తయారీ, నిపుణుల బృందంతో ముందంజ**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలతో హైదరాబాద్ లో నాణ్యమైన ఔషధాలను తయారు చేస్తున్న గ్రావిటీ ఫార్మా సంస్థ అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను సంపాదించుకుంటోంది. 2014లో హైదరాబాద్ పాషి మైలారంలో తయారై అమెరికాలో వ్యాపారం ప్రారంభమైన ఈ సంస్థ ప్రపంచ ఫార్మా రంగంలో ప్రముఖ స్థానాన్ని దక్కించుకుంటూ ముందుకు సాగుతోంది. అమెరికాలోని ప్రముఖ ఔషధ తయారీ సంస్థలలో టాప్ సంస్థల సరసన నిలుస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఖమ్మం నగరంలో మమత మెడికల్ కాలేజ్ నందు శుక్రవారం మార్చి 6 నుండి 8 వరకు 'తెలంగాణ న్యూరోసైన్సెస్ సొసైటీ 10వ వార్షిక సదస్సు' జరుగుతుంది. అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలకు అనుగుణంగా ఇండియాలో తయారయ్యే ఈ గ్రావిటీ ఔషధాలు అమెరికాలోని ప్రముఖ ఫార్మసీ చైన్‌లైన వాల్‌గ్రీన్స్, వాల్‌మార్ట్, సీవీఎస్ వంటి స్టోర్లలో అందుబాటులో ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎఫ్‌డిఏ ఆడిట్‌లో సంస్థ ఎలాంటి లోపాలు లేకుండా ఉత్తీర్ణత సాధించడం ద్వారా తన నాణ్యతా ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది. ఇండియాలో 2025 జనవరిలో వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించిన ఈ సంస్థ ఇప్పటికే లక్షకు పైగా డాక్టర్ల విశ్వాసాన్ని పొందింది. గ్రావిటీ ఫార్మా తొలి వార్షికోత్సవ వేడుకలు వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. సుమారు నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆధునిక తయారీ కేంద్రంలో సంవత్సరానికి సుమారు 1000 కోట్ల టాబ్లెట్లు తయారవుతున్నాయి. సంస్థలో 300 మంది పీహెచ్‌డీ నిపుణులు, 500 మంది ఎం.ఫార్మసీ ప్రొఫెషనల్స్‌తో కూడిన ప్రత్యేక బృందం పనిచేస్తోంది. ఆధునిక పరిశోధన, నాణ్యతా ప్రమాణాలతో సంస్థ ఔషధ రంగంలో ముందంజలో నిలుస్తోంది.కార్డియాక్ హెల్త్, డయాబెటిస్ నియంత్రణ, సెంట్రల్ నర్వస్ సిస్టమ్ ఆరోగ్యం, సాధారణ ఆరోగ్యం వంటి విభాగాల్లో గ్రావిటీ పలు ఔషధాలను అందిస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో నిపుణుల బృందం పనిచేస్తూ సంస్థను అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తోంది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ధీరజ్ గోరుకంటి నాయకత్వంలో సీఓఓ తిలక్, ఇండియా బిజినెస్ జీఎంలు నరేష్, వినోద్, కృష్ణ కిశోర్, న్యూరో విభాగం జీఎం నరేందర్ సహకారంతో సంస్థ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం న్యూరో సొసైటీ జనరల్ సెక్రటరీ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కె. జగదీష్ బాబు, అధ్యక్షులు డాక్టర్ పి. అసాధారన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ జి.వి. మురళి తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండలంలో బీజేపీ నూతన అధ్యక్షుడు బైకాని మహేందర్‌కు ఘన సన్మానం.....



**మల్లంపల్లి మండల ప్రతినిధి మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలానికి భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీ బైకాని మహేందర్‌ను మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి నాయకులు గోలుకొండ రాజు, మెరుగు రాజు, ఎం.డి. పాషా, తోటకూరి శ్రీకాంత్, నాయకుల శేఖర్, ఒన్నాల మహేష్, మూడేడ్ల నవీన్, పోతరాజు రమేష్, దాసరి సురేష్, గొట్టిముక్కుల రాకేష్, ఎండిగా రాజు, కందునూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లంపల్లి మండల అభివృద్ధికి బైకాని మహేందర్ నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. మహేందర్‌కు నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, మండల అభివృద్ధి కార్యక్రమాల్లో తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

## వెంకట సాయి నగర్ కాలనీలో ఎన్నికలు

**ఉప్పల్ మార్చి 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామంతపూర్ డివిజన్ లోని వెంకట సాయి నగర్ కాలనీలో ఎన్నికల కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ రవి, వైస్ చైర్మన్ రవికుమార్, ఎన్నికల కమిటీ సభ్యులు సంజీవ్ ,చారి, స్వామి, శంకర్, బీరప్ప దేవాలయంలో కాలనీ ఎన్నికల నిర్వహణ పై కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ ఎన్నికల షెడ్యూల్‌ను కమిటీ సభ్యులు ప్రకటించారు.కమిటీ నిర్ణయం ప్రకారం నామినేషన్ దాఖలు తేదీ 15 మార్చి 2026 (ఆదివారం)గా నిర్ణయించారు. నామినేషన్ల ఉపసంహరణ 18 మార్చి 2026 (బుధవారం)కాలనీ ఎన్నికలు 22 మార్చి 2026 (ఆదివారం) జరగనున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు డిపాజిట్‌గా రూ.25,000గా నిర్ణయించారు.ఎన్నికల్లో విజయం సాధించిన వ్యక్తి 15 రోజులలోపు కాలనీ కమిటీని పునర్వ్యవస్థీకరించాలి అని సమావేశంలో ముఖ్య నిర్ణయం తీసుకున్నారు. ఓపెన్ ప్లాట్లు కలిగిన వారికి ఓటు హక్కు ఉండదని ఎన్నికల కమిటీ స్పష్టం చేసింది. కాలనీ అభివృద్ధి దృష్ట్యా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించనున్నట్లు కాలనీ ఎలక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు.



# ఖమ్మంలో నేడు మహిళా సదస్సు

**• అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం**

**• సీనియర్ మహిళా పెన్షనర్లకు సన్మానం**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఖమ్మం నగరంలోని పెన్షనర్స్ భవన్లో మహిళా సదస్సు నిర్వహించనున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత హాజరుకానున్నారు. అలాగే ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్. శోభాదేవి, సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్. దుర్గాదేవి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుగుణ రాజేంద్రన్, రాష్ట్ర కార్యదర్శి డి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనను న్నారు. మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సదస్సు అనంతరం జిల్లాలో సేవలందించిన సీనియర్ మహిళా పెన్షనర్లను ఘనంగా సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులందరూ ఈ మహిళా సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు.

# చివరి పొలాలు వరకు నీరు అందించాలి

**కల్లూరు, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాగార్జునసాగర్ ప్రాజెక్టు మధిర బ్రాంచ్ కెనాల్ కు కనీసం 800 క్యూసెక్కులు నీటిని వదలాలని కల్లూరు డివిజన్ ఎన్ఎస్పి అధికారులకు రైతుల విన్నపం. కల్లూరు మండలం లోని వరి పంట ప్రస్తుతం చిరు పొట్ట దశలో ఉన్నది పొట్ట దశలోనే వరి పంటకు నీరు అవసరం అధికంగా ఉంటుందని పొట్ట దశలో నీటి ఎద్దడికి గురైతే దిగుబడి కూడా తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వారబంధిలో మధిర బ్రాంచ్ కు పది రోజులు పైగా నీటి విడుదల నిలుపు చేయటం వలన ఎర్ర నేలలు నీటి ఎద్దడికి గురి కావడం వలన పంటలు చేతికి రాకుండా పోయే ప్రమాదం ఉంది. బ్రాంచ్ కు 500 క్యూసెక్కులు మాత్రమే వదలడం వలన రైతుల భూములకు నీరు అందడం లేదనీ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ పొట్ట దశలో కనీసం 800 క్యూసెక్కులు నీరు వదులుతేనే రైతులు పంట పొలాల్లో చేరుతాయని అంటున్నారు. కనీసం10 రోజులు పొట్ట దశలో ఉన్న పైరును కాపాడటానికి చివర పొలాల వరకు నీరు చేరటానికి బ్రాంచి మీద అధికారులు పర్యటించి నీటిని అందించవలసిందిగా రైతులు కోరుచున్నారు

# ఆనారోగ్యంతో జవాన్ మృతి

**• నివాళులర్పించిన RSTPS రామగుండం సిఐఎస్ఎఫ్ యూనిట్**

**• జవాన్ మృతదేహంపై జాతీయ జెండా కప్పి నివాళులు**

**• కుటుంబానికి తక్షణ సహాయంగా రూపాయలు 35000 అందజేత**



**ములుగు, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మండలంలోని అబ్బపూర్ పరిధిలోని శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన గోనె రమేష్ 37 సంవత్సరాలు ఆనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఢిల్లీ లో సిఐఎస్ఎఫ్ యూనిట్లో జవాన్ గా విధులు నిర్వహిస్తున్నారు. రమేష్ 2014 సంవత్సరంలో సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగంలో చేరాడు. మొదటగా అస్సాం, రాజస్థాన్ రాష్ట్రాల్లో విధులు నిర్వహించి ప్రస్తుతం ఢిల్లీలో కొనసాగుతున్నారు ఈ క్రమంలోనే ఆనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం స్వగ్రామానికి చేరుకున్నారు. అయితే శుక్రవారం రాత్రి రమేష్ ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు కాగా రమేష్ మృతి విషయాన్ని తెలుసుకున్న తోటి ఉద్యోగులు శనివారం గ్రామానికి చేరుకొని నివాళులర్పించారు రమేష్ మృతదేహంపై జాతీయ జెండాను కప్పి విధి నిర్వహణలో రమేష్ చేసిన సేవలను గుర్తు చేసుకొని విలపించారు ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా మృతుని కుటుంభానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు తక్షణసాయంగా రూపాయలు 35000 కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతునికి భార్య , కుమారుడు,8 సంవత్సరాలు కూతురు 3 సంవత్సరాలు ఉన్నారు. జవాన్ మృతితో విషాదం అబ్బాపూర్ పరిధిలోని శ్రీరాములపల్లిలో జవాన్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అందరితో స్నేహపూర్వకంగా కలివేడుగా ఉండే రమేష్ ఆనారోగ్యం మాటున చిన్నతనంలోనే మృత్యు ఒడిలోకి చేరడం కుటుంబ సభ్యులతో పాటు బంధువులను శోక సముద్రంలో ఉంచింది. జవాన్ మృతదేహంపై ముక్కుపచ్చలారని పిల్లలు,భార్య రోధిస్తుండడం చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ASI వీఖ పాండే,హెడ్ కానిస్టేబుల్ ఎం. గణేష్,కానిస్టేబుల్స్ యాదవ్, అమన్ దీప్ సింగ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో సీసీ రోడ్డు మరమ్మతులు

**• ప్రజల సమస్యకు వెంటనే పరిష్కారం చూపిన కౌన్సిలర్ పూర్ణాచారి**





**పరకాల, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యకు స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి తక్షణ స్పందన చూపారు. వార్డులోని పాత సమత స్కూల్ సమీపంలో సీసీ రోడ్డు గుంతలుగా మారి, ఇనుప సలాకులు బయటకు రావడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేయగా, పరిస్థితిని స్వయంగా పరిశీలించిన కౌన్సిలర్ పూర్ణాచారి ప్రజల కష్టాన్ని గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీ పనులు ఆలస్యమవుతాయని భావించి, ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఆయన తన సొంత ఖర్చులతో సీసీ రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. గుంతలుగా మారిన రోడ్డు భాగాన్ని సీసీ పోయించి పూడ్చి వేయించారు. దీంతో ఆ ప్రాంతంలో రాకపోకలు మళ్లీ సాఫీగా సాగుతున్నాయి. పూర్ణాచారి తీసుకున్న ఈ చర్యపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవాభావంతో ముందుకు వస్తున్న కౌన్సిలర్‌గా ఆయన నిలుస్తున్నారని వార్డు ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పూర్ణాచారి మాట్లాడుతూ, వార్డులో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించడానికి తాను సిద్ధంగా ఉంటానని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం కూడా అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు నాయకులు సంఘ నరేష్, దార్నా నారాయణదాస్, వావిలాల రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరెంపుల జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ

**చదువుతో గ్రామానికి పేరు తీసుకురావాలని నాయకుల పిలుపు**

**విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, విద్యా సామగ్రి పంపిణీ**









**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సభను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగభరితంగా సాగింది. విద్యార్థుల విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలపై గురువులు, నాయకులు ప్రోత్సాహక మాటలు చెబుతూ వారిని ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా మాజీ రూరల్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జగదీష్, గ్రామ సర్పంచ్ బండి సతీష్, ఉప సర్పంచ్ షేక్ దావూద్, మాజీ ఏఏపీసీ చైర్మన్ పప్పుల విజయ, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ పప్పుల రమణ, మాజీ జెడ్పీటీసీ పెరుమాళ్లపల్లి మోహనరావు తదితరులు మాట్లాడుతూ... విద్యార్థుల అభివృద్ధి కోసం గ్రామస్థులు ఎల్లప్పుడూ సహకరిస్తున్నారని తెలిపారు. గత ఏడాది 10వ తరగతిలో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని, ఇచ్చిన మాట ప్రకారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు, గ్రామానికి, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ ఉద్యోగి పప్పుల రమాదేవి ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందించి ప్రోత్సహించారు. గతేడాది ఉత్తీర్ణత సాధించిన మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మాజీ జెడ్పీటీసీ మోహనరావు రూ.3,500 నగదు బహుమతులు అందజేశారు. అలాగే 2వ వార్డు సభ్యులు తంగెళ్లపల్లి నారాయణమ్మ విద్యార్థులకు కంపాస్ బాక్స్‌లు, స్కేల్‌లు, పెన్సిల్‌లు పంపిణీ చేశారు. ఇదే కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన ఏఏపీసీ చైర్మన్ రమాదేవికి స్వాగతం పలుకుతూ... మాజీ చైర్మన్ పప్పుల విజయకు ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభకు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగులమీరా, సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్, రిటైర్డ్ ఆర్.ఐ. కనకయ్య, ఉపాధ్యాయులు సతీష్, పార్వతి, కమల, వార్డు సభ్యులు కందుల భాస్కర్, గుండె తిరపయ్య, మోత్కురి లక్ష్మయ్య, విద్యార్థులు, ఆఫీస్ సబార్డినేట్ రఫీ, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షల మధ్య ఉత్సాహంగా ముగిసింది.

# నీతినిజాయితీ, అభివృద్ధికి మారుపేరు తుమ్మల

**- కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి**

**- భూదాన్ పేదలను మభ్యపెట్టడం మానుకోవాలని పువ్వాడ అజయ్‌కుమార్‌కు హితవు**

**అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ నాయకుల పిలుపు**



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా అభివృద్ధికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పై విమర్శలు చేస్తూ భూదాన్ భూముల అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలోనే ఈ భూములపై కోర్టులో కేసులు నమోదయ్యాయని, వాటి తీర్పు ఇటీవల వెలువడిందని గుర్తు చేశారు. పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న సమయంలో ఈ సమస్యపై స్పందించకుండా ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. భూదాన్ భూముల విషయంలో పేదలను కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టి వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో నీతి, నిజాయితీతో పాటు జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి ఎన్నికైనప్పటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై ఆరోపణలు చేయడం ఆకాశంపై ఉమ్మి వేసినట్లేనని విమర్శించారు. ఈ సమావేశంలో నగర ఐఎన్టీయూసీ అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల గోపాల్, కన్నం వైష్ణవీ ప్రసన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలే మహారాణులు సమాజానికి దిశానిర్దేశకులు







**- ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా**

**- మహిళా శక్తి, విద్య, స్వాభిమానంపై వక్తల ప్రేరణాత్మక సందేశాలు**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజ నిర్మాణానికి పునాది వేస్తూ కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు అద్భుత ప్రతిభను చాటుకుంటున్నారని, నేటి సమాజంలో మహిళలే నిజమైన మహారాణులని పలువురు వక్తలు పేర్కొన్నారు. గతంతో పోలిస్తే నేటి కాలంలో మహిళలు అడుగుపెట్టని రంగం లేదని, వారు సమాజ అభ్యున్నతికి ముందుండి దూసుకెళుతున్నారని కొనియాడారు. ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రఘునాథపాలెం మండల కేంద్రంలోని నిర్మాణం కానున్న సేవాలాల్ మహరాజ్ ఆలయ ప్రాంగణంలో వీరనారీమణుల ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత, సమాజంలో వారి పాత్ర, గౌరవం మరియు బాధ్యతలపై వక్తలు ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరనారీమణుల ఆశయసాధన సమితి గౌరవ సలహాదారులు చిట్యాల స్వేత మాట్లాడుతూ సమాజంలో ఇంకా కొనసాగుతున్న ద్వంద్వ ధోరణులను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మహిళలకు గౌరవం ఇస్తామనే మాటలు చెప్పే సమాజంలోనే వారిని అణగదొక్కే పరిస్థితులు కొనసాగుతున్నాయని, వాటిని ప్రతిఘటిస్తూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళలు సంకల్పిస్తే అసాధ్యం అనే పదమే లేదని, కుటుంబం మాత్రమే కాదు సమాజం మొత్తం వారి భుజాలపై ఆధారపడుతున్నందున వెనుకడుగు వేయకూడదని అన్నారు. నేటి తరం మహిళలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో పోరాటస్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మిస్సెస్ ఇండియా ఫస్ట్ రన్నరప్ ఎం.ఏ. ఫర్హా మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో సమానంగా ప్రతిభ కనబరుస్తున్న ఈ కాలంలో సామాన్యులుగా మిగిలిపోకుండా జ్ఞానం సంపాదించుకోవాలని సూచించారు. వివక్షత, ఆత్మన్యూనత భావాలకు దూరంగా ఉండాలంటే విద్య అత్యంత ముఖ్యమని, విద్యతో పాటు ఆరోగ్యం మరియు ఆర్థిక భద్రతపై కూడా మహిళలు దృష్టి సారించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పరిపూర్ణత సాధించగలిగితే మహిళలకు ఎలాంటి అడ్డంకులు నిలవలేవని ఆమె పేర్కొన్నారు. సామాజిక ఉద్యమకారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో అత్యధిక జనాభా మహిళలేనని, గతంలో ఎదుర్కొన్న అణచివేత పరిస్థితులను అధిగమించి నేడు మహిళలు మహారాణులుగా సమాజంలో ప్రభావవంతమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. దీనికి మూలం విద్యేనని, ప్రతి మహిళ చదువుతో శక్తివంతం కావాలని సూచించారు. రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ.. నేటి కాలంలో ప్రతి రంగంలో మహిళలు ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు. వారికి తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే మరింత గొప్ప విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. మహిళలపై వివక్షతకు తావివ్వకుండా వారికి సహకారం అందించాల్సిన బాధ్యత సమాజానిదని, మహిళల సమస్యల పరిష్కారానికి తాను కూడా సహానుభూతితో కృషి చేస్తున్నానని తెలిపారు. వీరనారీమణుల ఆశయసాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ బాణోత్ భద్రునాయర్, రఘునాథపాలెం సర్పంచ్ గాజుల కృష్ణ, గిరిజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ వీరన్న నాయక్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా జ్యోతి, కె. స్పందన, జాన్సీ, నాగమణి, సరోజిని, బాణోత్ ఉషా, వి. భద్రమ్మ, కవిత, లక్ష్మీ, సుభద్ర, రంగమ్మ, లక్ష్మీ నాయక్, బి. లక్ష్మీ, విజయ, షరీఫా బేగం, ప్రమీల, నద్యా నాయక్, బాలు నాయక్, సంజీవరావు, దాసరి శ్రీనివాస్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, యాకేష్, విజయ, శ్రీనివాసచారి, వీరన్న, డాక్టర్ రామకోటీ, నాగరాజు, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. కళాకారులు పమ్మి రవి, ఫక్రుద్దీన్, కొమ్ము రాదా తమ కళాప్రదర్శనలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళా సాధికారతకు అంకితమైన ఈ వేడుకలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ సమాజానికి స్ఫూర్తినిచ్చేలా సాగాయి.

# రంజాన్ పవిత్రతకు ప్రతీక ఇఫ్తార్ విందు

**- మతసామరస్యానికి ఖమ్మం ఆదర్శం: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**





**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రంజాన్ మాసం ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైన కాలమని, ఈ నెలలో ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పాటిస్తారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మతసామరస్యాన్ని పెంపొందించేలా అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సమాజానికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. నిజాంపేట్ యూత్ నాయకులు అజీమ్ (చోటు) ఆధ్వర్యంలో నిజాంపేట్ సెంటర్‌లో ఘనంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులతో కలిసి పువ్వాడ అజయ్ కుమార్ ఉపవాస ప్రార్థనలో పాల్గొని, అనంతరం ఉపవాసం ఉన్న వారికి ఖర్జూరాలు తినిపించి ఇఫ్తార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను భక్తి, శాంతి, సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. ఖమ్మం నగరం ఎప్పటికప్పుడు హిందూముస్లిం సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తూ పండుగలను కలిసి జరుపుకుంటూ మతసామరస్యానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు పరస్పర గౌరవంతో, సోదరభావంతో జీవించినప్పుడే నిజమైన మత సామరస్యం వికసిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ యూత్ నాయకులు, ముస్లిం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశయాల జ్యోతి రవన్న

**- పదో వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ, విజయవంతం చేయాలని పిలుపు**



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విప్లవ భావజాలానికి అంకితభావంతో జీవితాన్ని అర్పించిన సిపిఐ(ఎంఎల్) ప్రజాపంద మాజీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని నాయకులు పేర్కొన్నారు. ఆయన చూపిన పోరాట బాటను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రవన్న 10వ వర్ధంతి సభ సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ శనివారం ఖమ్మంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. రామయ్య, సివై పుల్లయ్య మాట్లాడుతూ.. రవన్న ప్రజాపందా సిద్ధాంతాన్ని విశ్వసించి తన జీవితమంతా ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితం చేశారని గుర్తు చేశారు. అతివాద, మితవాద దోరణులను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు నాయకులు ప్రజలతో మరింత సన్నిహితంగా మమేకమై ప్రజానాయకులుగా ఎదగాలని రవన్న ఎప్పటికప్పుడు ప్రోత్సహించారని తెలిపారు. తన ప్రత్యేక కృషితో అనేక మంది కార్యకర్తలను, నాయకులను, సానుభూతిపరులను తయారు చేసి ఉద్యమాన్ని బలోపేతం చేశారని కొనియాడారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా దాదాపు రెండు దశాబ్దాలకు పైగా సేవలందిస్తూ ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లో జరిగిన ప్రజా ఉద్యమాలను సమన్వయం చేయడంతో పాటు నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, ఉభయ గోదావరి జిల్లాల్లో భూమిలేని పేదలను సంఘటితం చేసి పోడు భూముల పోరాటాన్ని నడిపించిన మహనీయుడని వారు వివరించారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా కూడా ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. కామ్రేడ్ రవన్న 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా కన్నుమూశారని, అప్పటికి ఆయన వయస్సు 68 సంవత్సరాలు మాత్రమేనని గుర్తు చేశారు. సమానత్వం, సోషలిస్టు సమాజం నిర్మాణమే తన జీవిత లక్ష్యమని భావించిన రవన్న ఆశయాలను సాధించడం మన అందరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రవన్న పదో వర్ధంతి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలు, ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆవుల అశోక్, సిహెచ్ శిరోమ ణి, ఝాన్సీ, కె. శ్రీను, శోభ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో నయా "నో" రౌడీ షీటర్లు...

**పరకాల, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి):** పరకాల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో కఠిన వైఖరి ప్రదర్శిస్తూ నేరస్థులపై ఉక్కుపాదం మోపుతున్న పోలీస్ అధికారి అంటే ప్రస్తుతం అందరి నోట వినిపిస్తున్న పేరు పరకాల పోలీస్ స్టేషన్ సీఐ క్రాంతి కుమార్. గతంలో ఎన్నడూ లేని విధంగా నేరాల నియంత్రణపై దృష్టి సారించిన ఆయన, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై రాజీపడని ధోరణితో వ్యవహరిస్తూ పట్టణంలో పోలీసింగ్‌కు కొత్త దిశను చూపుతున్నారు. పరకాలలో అనేకమంది పోలీస్ అధికారులు విధులు నిర్వహించి వెళ్లినా, క్రమశిక్షణతో నేరాలపై ఉక్కుపాదం మోపుతూ ప్రత్యేక గుర్తింపు పొందిన అధికారిగా సీఐ క్రాంతి కుమార్ పేరు నిలిచిపోయింది. ముఖ్యంగా నేరాలకు పాల్పడే రౌడీ మూలకాలను అదుపులో పెట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటూ గత రెండు సంవత్సరాల వ్యవధిలోనే కొత్తగా తొమ్మిది రౌడీ షీట్లు నమోదు చేయడం ద్వారా నేరస్థుల్లో భయాందోళనలు రేపారు. ఈ చర్యలతో రౌడీ షీటర్లకు ఒక విధంగా చెప్పాలంటే పోలీస్ స్టేషన్ అంటేనే గుబులు పుట్టే పరిస్థితి ఏర్పడింది. సీఐ క్రాంతి కుమార్ విధుల్లోకి వచ్చిన తరువాత పరకాల పట్టణంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని స్థానికులు చెబుతున్నారు. దొంగతనాలు, గొడవలు, అల్లర్లు తగ్గుముఖం పట్టడం ఆయన కఠిన చర్యల ఫలితమని పలువురు అభిప్రాయపడుతున్నారు. నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా ముందస్తు చర్యల ద్వారా నేరాలను అరికట్టడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అయితే సీఐ క్రాంతి కుమార్ పని తీరు కేవలం కఠినతకే పరిమితం కాదు. ఒక బడిపంతుల మాదిరిగా ముందుగా తప్పు చేసిన వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం ఆయన ప్రత్యేకత. మొదటిసారి తప్పు చేసిన వ్యక్తులకు మంచి చెడు బోధిస్తూ, ఇలాంటి మార్గం జీవితాన్ని నాశనం చేస్తుందని హెచ్చరిస్తూ వారికి మార్గనిర్దేశం చేస్తారు. సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని వారికి అవగాహన కల్పించడం ద్వారా వారిని సరిదిద్దేందుకు ప్రయత్నిస్తారు. కానీ పదేపదే నేరాలకు పాల్పడుతూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కే వారికి మాత్రం సీఐ క్రాంతి




కుమార్ ఎలాంటి ఉపశమనం ఇవ్వరు. అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటూ రౌడీ షీట్లు నమోదు చేసి గుణపాఠం చెప్పే వరకు వెనక్కి తగ్గని ధోరణితో వ్యవహరిస్తున్నారు. దీంతో పరకాలలో రౌడీ మూలకాలు పోలీసుల పర్యవేక్షణలో ఉండే పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేకంగా యువతను తప్పుదారిలోకి నెడుతున్న గంజాయి, గుడుంబా, ఇతర మత్తు పదార్థాలపై కూడా ఆయన ఉక్కుపాదం మోపారు. మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని పాడు చేసుకుంటున్న యువతను పిలిపించి వారికి కౌన్సిలి ంగ్ నిర్వహించి మంచి మార్గంలోకి తీసుకు వచ్చిన సంఘటనలు అనేకం ఉన్నాయి. యువత భవిష్యత్తు దెబ్బతినకూడదనే ఉద్దేశంతో వారికి అవగాహన కల్పించడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇస్తున్నారు. అంతేకాదు కుటుంబ కలహాల పరిష్కారంలో కూడా సీఐ క్రాంతి కుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య తలెత్తే గొడవల విషయంలో పోలీస్ స్టేషన్‌ను పంచాయతీ వేదికగా మార్చకుండా, కుటుంబ పెద్దలా వ్యవహరిస్తూ ఇద్దరికీ కౌన్సిలింగ్ ఇస్తున్నారు. వారి సమస్యలను ఓర్పుతో విని, సొంత కుటుంబ సభ్యుడిలా లీనమై వారిని కలిపిన సంఘటనలు అనేకం ఉన్నాయి. కొంద రు విడిపోవడానికి సిద్ధమైన దంపతులను కూడా సర్దిచెప్పి తిరిగి కలిపిన ఘటనలు పరకాలలో చర్చనీయాంశంగా మారాయి. "కుటుంబం కాపాడాలిడ కోపం కాదు, సహనం అవసరం" అనే సందేశంతో భార్యాభర్తలకు బోధిస్తూ వారు చిరకాలం కలిసి జీవించాలని సూచించడం ఆయన మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ విధంగా ఒకవైపు నేరస్థులపై ఉక్కుపాదం మోపుతూ, మరోవైపు తప్పు చేసిన వారిని సరిదిద్దే ప్రయత్నం చేస్తూ సీఐ క్రాంతి కుమార్ పోలీసింగ్‌కు మానవీయ కోణాన్ని జోడించా రు. ఆయన కఠిన చర్యలతో రౌడీ షీటర్లలో భయం నెలకొనగా, నిజాయితీగా జీవించే ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరిగింది.

నేరాలపై రాజీ లేని వైఖరి, రౌడీ మూలకాలకు కట్టడి, యువతను తప్పుదారిలోకి వెళ్లకుండా కాపాడే చర్యలు, కుటుంబాలను కాపాడే కౌన్సిలింగ్ ఈ నాలుగు అంశాలతో సీఐ క్రాంతి కుమార్ పరకాలలో ఆదర్శ పోలీస్ అధికారిగా నిలుస్తు న్నారు.

"తప్పు చేసిన వారికి కౌన్సిలింగ్‌డ మారని వారికి చట్టం కఠినంగా" అనే విధానంతో ముందుకు సాగుతున్న సీఐ క్రాంతి కుమార్ పరకాల పట్టణంలో శాంతిభద్రతలకు కంచుకోటగా నిలుస్తున్నారని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆయన తీసుకుంటున్న కట్టుదిట్ట మైన చర్యలతో పరకాలలో నేరాలకు చెక్ పడగా, రౌడీ మూలకాలకు గుబులు పుట్టిన పరిస్థితి నెలకొంది.

# అత్యవసర చికిత్సకు సీఎంఆర్ఎఫ్ అండ

**● మాదారం మహిళకు రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎంపీ రఘురాం రెడ్డి**

**● పేదలు వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి**



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అత్యవసర వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న ఓ పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శనివారం ఊరట లభించింది. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ప్రత్యేక చొరవతో కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన గుంపెనపల్లి విజయలక్ష్మికు రూ. 2. 50 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. తీవ్రమైన కీళ్ల నొప్పులతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విజయలక్ష్మి ఇటీవల ఎంపీ రఘురాం రెడ్డిని కలిసి తన సమస్యను వివరించారు. బాధితురాలి పరిస్థితిని తెలుసుకున్న ఎంపీ మానవతా దృక్పథంతో స్పందించి, వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించాలని సిఫారసు చేశారు. ఎంపీ చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన ప్రభుత్వం హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) లో మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు రూ. 2. 50 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు జారీ అయిన ఎల్ఓసీ పత్రాన్ని శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎంపీ రఘురాం రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. విజయలక్ష్మి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. తమ కుటుంబ సమస్యను గుర్తించి వైద్య చికిత్సకు అండగా నిలిచిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తమకు ఎంతో ధైర్యం, ఆశ నింపిందని వారు భావోద్వేగంతో పేర్కొన్నారు.

# గర్షకుర్తి సరస్వతి హైస్కూల్‌లో విద్యార్థుల అద్భుత రికార్డులు



**గంగాధర మార్చి 7 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం, గర్షకుర్తి గ్రామంలోని సరస్వతి హైస్కూల్‌లో విద్యార్థులు ఘనమైన రికార్డ్ లు సాధించారు. పాఠశాల విద్యార్థులు అత్యంత వేగంగా జ్ఞాన పరీక్షల్లో భాగంగా సరికొత్త రికార్డులను సృష్టించారు. ఈ సందర్భంగా, ఎల్.కె.జి స్థాయి విద్యార్థులు దాది ఆయాన్స్ మరియు తడిగొప్పుల దియాన్సి, కేవలం 28 సెకన్లలో రాష్ట్రాలు మరియు వాటి రాజధానులను నచ్చిన క్రమంలో చెప్పగలగడం ద్వారా అద్భుత ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా, 6వ తరగతి విద్యార్థి మిట్టపెల్లి సాందీపకృష్ణ, 38 సెకన్లలో 118 ఎలిమెంట్స్ పీరియాడిక్ టేబుల్ నుండి చెప్పి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో రికార్డ్ నమోదు చేసుకున్నారు. విద్యార్థులను సత్కరించడానికి తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇ. ఈ. రాంప్రసాద్ అరుణ, సహ-కో ఆర్డినేటర్ మార్కులు, రికార్డు ధృవీకరణ పత్రాలు మరియు మెడల్స్ పంచారు. ఈ సందర్భంగా, రిటైర్డ్ ప్రిన్సిపల్ లయన డా. బుర్ర మధు సూదన్ రెడ్డి, న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పాఠశాల ప్రిన్సిపల్ మిట్టపెల్లి మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్ మరియు పాఠశాల కరస్పాండెంట్ విట్టపెల్లి రాజశేఖర్ విద్యార్థుల ఘనతను అభినందించారు.

# గంగాధర మండల రైల్వే లైను భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం



**గంగాధర మార్చి 7 (పీ సి డబ్ల్యూ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం రంగారావు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో కొత్తపెల్లి మనోహరబాద్ రైల్వే లైన్ లో భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులతోటి ఎమ్మెల్యే మాట్లాడారు. దశాబ్ద కాలం పాటు ఎదురుచూస్తున్న నిర్వాసితులకు నష్టపరిహారం త్వరలో అందబోతుందని తెలియజేశారు. నష్టపరిహారం డబ్బులు త్వరగా వారి అకౌంట్ కు పంపిస్తారని తెలియజేశారు. స్థానిక సర్పంచి దాసరి శంకరయ్య ఎమ్మెల్యే దృష్టికి రేషన్ షాప్ ఏర్పాటు గురించి వేసవికాలం దృష్టిలో పెట్టుకొని రెండు బోరింగులు, డబల్ రోడ్డు ఏర్పడడంతోటి వీధి స్తంభాలు ఎత్తు తగ్గడంతోటి స్తంభాలు కావాలని అడిగారు. ఫ్లోరైడ్ ఉన్న పైప్లైన్లలో నీరు సప్లై జరగలేదు అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే గారు తక్షణమే కలెక్టర్ గారి తోటి మాట్లాడి రెండు బోరు బావులు మంజూరు చేయించారు. అలాగే రేషన్ షాపు ఆర్ డి ఓ గారితో మాట్లాడి త్వరగా మంజూరు చేయించమన్నారు. ఎమ్మెల్యే గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్డీవో, తహసిల్దార్ ఎంపీడీవో స్థానిక సర్పంచి దాసరి శంకరయ్య ఉప సర్పంచ్ బహదూర్ రెడ్డి నిర్వాసితులు గ్రామ ప్రజలు పాల్గొనడం అయినది.